# నల్లేనలుట నర్లనల్లి

**భాగంటి శంకర్**

**బజార్ల** కాలు నరసన్న ముష్టి గుడ్డని మడి చేద్దామని మూడో సారి అనుకుని ఏదో ఆలోచించి ఊరుకున్నాడు. గుడ్డ నిండా నాణాలు. నరసన్నని చూసి ఈర్ష్య పడని ముష్టి వాడు లేడు. గవర్నమెంటు ఉద్యోగస్థుడిలా వేళ కొచ్చి, వేళ కెళతాడు వాడు. ఎనిమిదింటికి నల్లగుట్ట కొచ్చి, ముష్టి గుడ్డని పరిచి నాలుగు వైపులా నాలుగు పెంకు లుంచి, రత్తి అందాన్ని ఆలోచిస్తూ పన్నెండు కానిస్తాడు. నోట పెడడు. దీనంగా అడగడు మనుషుల్ని చూసి చెయ్యి మాత్రం జాపుతాడు. బూరగాలుని అందరూ చూసేలా పంచెని పైకెత్తి ఉంచుతాడు. ఏనుగు పాదంలా ఉంటుంది వాడి కాలు. వేళ్ళు బయట కొచ్చేసిన వాపు లాంటి వాడి కాల్ని చూస్తే కనికరం, జుగుప్స కలిగి కాసులు రాలుస్తా రంతా. పన్నెండుకి భోజనానికి లేచి రెండు కల్లా మళ్ళీ వస్తాడు. సాయంత్రం చీకటి పడుతూంటే సారా పాకకి పోతాడు. మత్తులో ఊగుతూ గుడిసెకి వాడొచ్చేసరికి రత్తి స్నానం చేసి వంట చేస్తుంది. కడుపు నిండా తిని, తనివి తీరా రత్తిని అనుభవించి నిద్ర పోతాడు. ముష్టి వాళ్ళకి నరసన్న ఆఫీసరు. నరసన్న కుడి చేతిని చూపిస్తూ "చూడరా ఈడి ధన రేఖ, జెర్రిలా ఎలాగుందో" అని అప్పన్న అంటూంటే బూరగా బంత మొహం చేసుకుంటూ చూస్తాడు నరసన్న.

నల్లగుట్ట గొప్ప వాళ్ళ నందనవనం. రాత్రి పగలు విశ్రాంతం లేకుండా మత్తులో మునిగి తేలే మనుషుల కది సరైన స్థావరం. నరసన్న బూరకాలులా నల్లధనం పెరిగుంది వాళ్ళ దగ్గిర. నరసన్నకి ముష్టి వేసే కార్లు ఉన్నాయి, స్కూటర్లు ఉన్నాయి. పొద్దున్నే వాడికి పది పైస లేస్తే వాళ్ళకి కష్టాలు రావని వాళ్ళ నమ్మకం. ఆ నమ్మకమే వాడికి రోజూ సాయంత్ర మయ్యేసరికి ఆరు రూపాయల పైన తెచ్చి పెడుతుంది. ఆ నమ్మకం ముష్టి వాళ్ళందరూ వాడి చుట్టూ భజన చేసుకు తిరిగేలా చేసింది. రత్తి నరసన్నల పెళ్ళి ముష్టి వాళ్ళు సీతా రాముల పెళ్ళిలా చేశారు. ఎక్కువాదాయం వచ్చే నరసన్న దొరకడం రత్తికి పూర్వ జన్మ సుకృతం. స్వంత వికలతో, లావైన అదృష్టంతో వెలుగుతున్న నరసన్న సరసన రత్తి చీకూ చింతా లేని బతుకు బతుకుతూంది.

రత్తి రాలేదేమని నరసన్న అనుకొని డబ్బులు లెక్కేశాడు. ఎనిమి దింటికి 'ఒంటి గుడ్డ' దుకాణం తెరవగానే అంబాసిడర్ కారొకటి స్పీడు తగ్గించి రెండు రూపాయల నోటు విసిరి వెళ్ళింది. కొత్త పది పైసలు ఎన్ని కార్లో వేశాయి. అమెరికన్లు ముగ్గురు అర్ధ రూపాయి వేశారు. మొత్తం ఆరున్న రయింది. నరసన్న కాడబ్బు గొప్ప వాళ్ళ వాన వేస్తూ ఆనందా నిచ్చింది. అమావాస్య రోజేమో నల్లగా చీకటి పడింది. నరసన్నకి సారా కొట్టుకి వేళయింది. "ఏదన రత్తి, సినిమాకి పోయింది" అనుకుని నరసన్న లేచాడు. బూరగాలు ఈడ్చుకుంటూ పచ్చ మేడ దాటాడు. పచ్చ మేడ నల్ల నోట్లతో కట్టిన మేడ. నల్ల నోట్లతో రోజూ పేకాడించే మేడ. గొప్ప గొప్ప తెల్ల తోలు ఆడవాళ్ళ దేహ వడువుల్ని చేయించే మేడ. ఏ పోలీసూ పరివారాల కైనా దారి, రాలేని మేడ. "అదృష్ట మదృష్ట మంటారు—ఏ మదృష్టమో, ఆళ్ళని రాత్రిం బవళ్ళు జూద మాడుకోమని, తాగి తాగి అందమైనోళ్ళని అనుభవించమనీ రాశాడు. నన్నిలా అడుక్కోమని రాశాడు." అనుకున్నాడు నరసన్న. సారా కొట్టు కెళ్ళి నాలుగు గ్లాసులు లెక్కించి బూరగాలు ఈడుస్తూ గుడిసె కెళ్ళాడు. నులక మంచం మీద చుట్ట కాలుస్తూ పడుకున్నాడు. లేచేసరికి సగం రాత్రయింది. "రత్తి జాడ లేదు" అనుకుని అప్పాయమ్మ ఇంటి కెళ్ళి "కాస్త కూడెట్టే అప్పాయమ్మా, రత్తి సినిమాకి పోనాది" అన్నాడు నరసన్న. వాడలా అనీ అనడంతో "రా నాన్నా కూకో" అని ఆప్యాయంగా అంది అప్పాయమ్మ. గట్టు మీద కూర్చుంటూ "పోలిగాడు రావేదేటి?" అడిగాడు నరసన్న. "ఆడు తాగి ఏడున్నాడో" అంది అప్పాయమ్మ మొహమంతా కళ్ళు చేసుకుని. గిన్నెతో తెచ్చి పెట్టింది కూడు. జుర్రు కున్నాడు నరసన్న, ఇగురు పంచు కుంటూ. గట్టిగా త్రేన్చి మంచి నీళ్ళు తాగాడు. చెయ్యి కడుక్కుని బుడ్డి దీపం మీద కొంగి చుట్ట ముట్టించాడు. అప్పాయమ్మ గుమ్మం దగ్గిర కెళ్ళి ఒంటి తలుపు వేసింది. నరసన్నని తీసుకుని నులక మంచం మీదికి పోయింది. మత్తుగా, ఎర్రగా ఉన్న కళ్ళతో నరసన్న అప్పాయమ్మని కొరుక్కు తిన్నాడు. పైట తీసేసిన అప్పాయమ్మ నరసన్న జేబులోంచి చిల్లర తియ్యబోయింది.



"ఏటే, కావలిస్తే తీసుకోవే" అంటూ పిడికిలితో పిడికిలి చిల్లర దాని కిచ్చేడు వాడు.

"బూరగాలు మావ చాన మంచోడు" అంటూ నరసన్నని చుట్టుకుంది అప్పాయమ్మ. "రత్తి నాగ్గేసి వాకాడుండిపోకూడదా మావా" అంది నరసన్న జుత్తుని వేళ్ళతో నిమురుతూ.

"నీకు పోలిగాడు నేడేటి?" అన్నాడు నరసన్న.

"ఆడ్ని నే నాగ్గేస్తా. బూరగాలుని పూజిస్తానే కాడే ఏడంటా. రత్తితో నీకు పిల్లా, జెల్లా నేను నాతో ఉంటే గుండు లాటి కూనని కంటా" అంది అప్పాయమ్మ నరసన్న బూరగాలుని కౌగలించుకొని, ముద్దు పెట్టుకుంటూ.

నరసన్నకి ఒళ్ళు మండి పోయింది. రత్తిని అదన్న మాటకి సారా మత్తంతా దిగిపోయినట్లనిపించింది.

"మూడొశే, నాకు కూన లేదుకు? రత్తికీ నాకూ ఉన్న బంధం నీకు తెలీదు. ఆది దేవతే, దేవత! దాంతో ఈ గుడిసెలో ఉంటే ఆ వేడుకల్లో ఉన్నట్టే ఉంటాది" అంటూ ఆవేశంతెచ్చుక నాడ్నడు వాడు.

"ఎరి నా కాడకెందుకొచ్చినావ్? ఆది సూత్రం పోదేటి ఊరోళ్ళతో? ఇదేనేటి బంధం??"

"ఏటే? నీమీద పోతాదే పోతే? అందునో తప్పేటే? మూడా గొప్పోళ్ళని — నల్లగుట్ట గొప్పోళ్ళని! ఆళ్ళు పోటం నేదూ? ఆళ్ళ పెళ్ళాలు పోటం నేదూ? పొద్దంతా మూస్తూంటూ. ఆల్లేటి సేస్తె అదే సేస్తె వేను. ఆళ్ళకి, మావకీ తేడేటి?? బంధానికీ, దానికీ సంబంధమే నేదు, గ్రహించుండా -నీకాడ కిక రానే రాను. గూడెం గూడెంలో ఎంత్తి నా కడ్డు సెప్పదు!" అంటూ గడియ తీసుకుని బైట కొచ్చేడు నరసన్న.

"చమించు మావా! తక్కుర్తి మొండని. నా కాడకి రాడం మానీకు" అన్న అప్పాయమ్మ మాటలు వినీ వినకుండా గుడిసెకి పోయాడు నరసన్న.

పెడలికిన అరుగు మీద కూర్చుని చుట్ట మీద చుట్ట కాలుస్తూ ఆలోచిస్తున్నాడు నరసన్న. డబ్బు మా సెడ్డది. కళ్ళుకుట్టేస్తాయి. ఆశవాగే ఉంటుంది. మనుసుల్ని సెడ పుతాది, దయ్యాలాట లాడిస్తాది. అనుకొన్నాడు వాడు. కుక్కలు అరిచేయి. రత్తి వచ్చింది. "మావా" అంటూ వస్తానే వాడిమీద పడింది అది. "ఏటే? ఎక్కడికి పోనావు?" అన్నాడు నరసన్న.

"తాగు, తాగు మావా" అంటూ చీరలోంచి తీసి సీసా ఇచ్చింది రత్తి.

చిక్కని చీకటిలో చుక్కలా, చక్కని ఎపిలో సగాని కువ్వ చుక్క మెరుస్తూ నరసన్నని ఉక్కిరి బిక్కిరి చేసింది.


"అబ్బ, ఏదేది, నల్లడుండాలే నువ్వు" అంటూ నోట్లో పెట్టుకున్నాడు నరసన్న.

"మరేం మావా, రేపు నాకు కోక, నీకు నాప్పి" అంటూ ఏభై రూపాయల నోటు తీసి చూపించింది, కొంగు ముడి విప్పి. ఆశ్చర్యంగా, ఆనందంగా చూసేడు నరసన్న. "ఎక్కడిది, ఎక్కడిది? ఎవాగ?" అంటూ నోటు తీసుకున్నాడు వాడు.

"పచ్చమేడకాడ బాబు నన్ను పిలిసి, ఈయేళ ఎవరూ రానేదు, నువ్వుండే' అన్నాడు. బాబు తెగ తాగేసినాడు ... 'రాయే' అని నన్నట్టుకున్నాడు. ఎర్రగా సూరీడు నా గున్నాడు బాబు! జేబులో సెయ్యెట్టి డబ్బు లాక్కో బోతుంటే 'డబ్బు కావాలేటే?'' అంటూ ఏభై రూపాయి లిచ్చినాడు. సందకుండా సగం సీసా సీరలో దాసి నీకు తీసుకొచ్చినా. మెత్తటి పరుపు సానా బాగుంది మావా— నల్లగా నవేసింది" అంది రత్తి.

"అదదే, ఇదిదేనే, నోసనే ఎయ్య దిది" అంటూ సీసా ఖాళీ చేసేడు నరసన్న.

రాత్రి నల్లగా ఉంది. నరసన్నకి - రత్తికి ఏభై రూపాయలూ నల్లగా కన్పించలేదు; అమావాస్య చీకట్లూ వాళ్ళని అలుముకోలేదు!! ★

# నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్, ప్రపంచమంతటా దంత వైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు. పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే :



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం : ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

హాయినిగొల్పే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్న ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు !




ఒక్క దంతవైద్యులు మాత్రమే దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

DC.G.64 TL